క్లుప్తంగా

ఎన్డీ అభ్యర్థిగా మురళీకృష్ణ



బయ్యారం: మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి న్యూడెమోక్రసీ ఇరువర్గాల ఉమ్మడి అభ్యర్థిగా మండలంలోని పందిపంపుల గ్రామానికి చెందిన మోకాళ్ల మురళీకృష్ణ ను ప్రకటించారు. ప్రస్తుతం ఆయన న్యూడెమోక్రసీ(చంద్రన్నవర్గం) బయ్యారం సబ్‌డివిజన్ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా పోరాడే పార్టీ అభ్యర్థిగా తనకు ప్రజలు మద్దతు ఇవ్వాలన్నారు.

అమరులకు నివాళి



కాగడాల ప్రదర్శనలో పాల్గొన్న నాయకులు

డోర్నకల్ : మండలంలోని వెన్నారంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కాగడాల ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్. లింగ్యా మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద కార్పొరేట్ దోపిడికి వ్యతిరేకంగా భగత్‌సింగ్ ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. నాయకులు ఎస్‌కె.బాబన్న, సామ పాపయ్య, వెంకన్న, చింతల సత్యం, శంకర్రావు, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సహజం



తొర్రూరు రూరల్ : ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేసే వారికి ఉద్యోగ విరమణ సహజమని హెచ్‌ఎం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని కంఠాయపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ ఉపాధ్యాయుడి విధులు నిర్వర్తిస్తున్న కాంతాల సోమిరెడ్డి బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈసందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి, పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

వైస్ చైర్మన్‌కు సన్మానం



వెంకన్నను సన్మానిస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్ : మహబూబాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన మార్నేని వెంకన్నను మున్నూరుకాపు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నీలం శ్రీనివాస్, మూలగుండ్ల వెంకన్న, తుంపిళ్ళ శ్రీనివాస్, చందా గోపి, యాసం రమేష్, మద్దెల రమేష్, జిన్నారెడ్డి శ్రీనివాస్, మార్నేని రఘు, ఆగే వెంకన్న, మందాటి శ్రీనివాస్, సిరంశెట్టి రఘు, కేదాసు సుధాకర్, పాశం రమేష్ పాల్గొన్నారు.

అన్నదానం

మహబూబాబాద్ అర్బన్ : సినీ హీరో రామ్‌చరణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో మెగాస్టార్ అభిమానులు కేక్ కట్ చేసి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం రైల్వే స్టేషన్, బస్టాండ్ సెంటర్‌లో అనాథలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు దాసరి రావీష్, ఎస్టీ మునీర్, మోదుగటు కాటయ్య, బోనగిరి శేఖర్, గాండ్ల రాము, నీలేష్‌రాయ్, వేర్పుల అనిల్ కుమార్, వివేక్, సురేష్, శ్రీకాంత్ తదితలరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి



మహబూబాబాద్ అర్బన్ : జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియామకమై మొదటి సారి మానుకోటకు వస్తున్న జాటోత్ హుస్సేన్ నాయక్ సన్మాన సభ ఈనెల 29న నిర్వహిస్తున్నట్లు వివేకానంద విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎడ్ల అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడారు. ఈ నెల 29న ఉదయం 10 గంటలకు గిరిజన యువకులతో హుస్సేన్ అభిమానులతో మానుకోట జిల్లా కేంద్రంలోని పాత, కొత్త బజారులో బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అనంతరం ఘనపుర గార్డెన్‌లో హుస్సేన్‌కు ఆత్మీయ సన్మానం ఉంటుందని, అభిమానులు, గిరిజనులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. శ్యామ్‌సుందర్ శర్మ, వద్దిరాజు రామచందర్ రావు, వల్లభు వెంకటేశ్వర్లు, చీకటి మహేష్ గౌడ్, పల్లె సందీప్, ప్రేమ్‌రాయుడు, చూపూరి వెంకన్న, మదన్ లాల్, సురేందర్, సంపత్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం.. అస్తవ్యస్తం

- డ్రెయినేజీ లేక రోడ్లపైనే మురుగు నీరు
- తండాల్లో దర్శనమిస్తున్న పెంటకుప్పలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



మురుగునీరు చేరి గుంతగా మారిన రోడ్డు

చిన్నగూడూరు : తండాల్లో పారిశుద్ధ్యం లోపించింది.. స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి చివరివరకు చేరుకోవడం లేదు.. పల్లెప్రగతి కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆయా గ్రామాలకు నిధులు కేటాయించిన అభివృద్ధి పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అన్న చందంగా ఉంది. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో రోడ్ల వెంబడి పెంటకుప్పలు, చెత్తాచెదారం, మురుగునీటితో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. మండల కేంద్రంలోని బొడ్రాయి సెంటర్‌లో రోడ్డుపై మురుగు నీరు చేరి బురదమయంగా మారి గుంతలు ఏర్పడ్డాయి. అందులో మురికినీరు చేరి పాకురు పట్టి దుర్వాసన వస్తోందని స్థానికులు చెబుతున్నారు. అంతేకాకుండా ద్విచక్రవాహనాలు జారిపడే ప్రమాదముందని వాహనదారులు తెలుపుతున్నారు. మండల పరిధిలోని తుమ్మలచెరువు తండాల్లో పరిశుభ్రత లోపించి రోడ్ల వెంబడి, గృహ సముదాయాల్లో మురికినీరు, పెంట కుప్పలు దర్శనమిస్తున్నాయి. పెంట కుప్పలను రోడ్ల వెంబడే డంపింగ్ చేస్తుండడంతో దుర్వాసన వస్తోందని తండావాసులు పేర్కొన్నారు. దీంతో దోమల బెడద అధికమై అనారోగ్యానికి గురి కావల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై అధికారుల పట్టింపు లేకపోవడంతో ప్రజలకు శాపంగా మారిందని చెబుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొందని ప్రజలు వివరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్లపై మురుగునీరు, పెంటకుప్పలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



రోడ్డు పక్కనే డంప్‌చేసిన వ్యర్థాలు

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



మాట్లాడుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ రవీందర్

మహబూబాబాద్ అర్బన్ : బాలికలు పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించినట్లయితే ఆరోగ్యవంతంగా ఉంటారని మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చౌకీదర్ రవీందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో బుధవారం విద్యార్థినులకు కౌమరదశపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా చౌకీదర్ రవీందర్ హాజరై మాట్లాడుతూ.13 నుంచి 18 సంవత్సరాల వయస్సుల్లో వచ్చే సమస్యలతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకంలో నడవాలని, కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. సమాజంలో జరుగుతున్న టువంటిపై విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ఆరుద్ర వెంకటేశ్వర్లు, సుశ్రత ఫౌండేషన్ సభ్యులు దార హిందుభారతి, రాణా, శంకర్, రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి



ఉపాధి కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న డాక్టర్ రాజ్‌కుమార్

పెద్దవంగర : వేసవి కాలంలో శరీరంలో నీటిస్థాయి తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పల్లెదవాఖాన వైద్యుడు రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని వడ్డేకొత్తపల్లి, పోచారం గ్రామాల్లో ఉపాధిహామీ పథకం పనులు చేస్తున్న కూలీలకు వేసవి దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మనం తాగే నీటి కంటే వేసవిలో ఎక్కువ నీటి పరిమాణం బయటకు వెళ్తుందని పేర్కొన్నారు. ఈ సమయంలో డీహైడ్రేషన్ సమస్య ఎదురవుతుందన్నారు. శ్వాస, చెమట, పలు రకాలుగా నీటి శాతాన్ని కోల్పోతామని చెప్పారు. ఈ క్రమంలో ఓఆర్‌ఎస్‌ను తీసుకుంటే ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఎండ తీవ్రత లేని సమయంలో పనులు పూర్తి చేసుకోవాలని, పని ప్రదేశాల్లో నీడ, నీటి సౌకర్యాలు ఉండేటట్లు చూసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా జీపీ కార్యదర్శులు మురళి, మణికుమార్, టీఏ యాకయ్య, ఎఫ్ఏ హరీష్, మేట్లు రామ్మూర్తి, అనిల్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

మెస్ చార్జీలు పెంచాలి

మరిపెడ : సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నా విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు మాత్రం ప్రభుత్వాలు పెంచడం లేదన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. హాస్టళ్ల పై జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వార్డెన్లు సమయపాలన పాటించడం లేదని ఆరోపించారు. ఆయనతో పాటు మహేష్, వినయ్, పూజ తదితరులున్నారు.

సర్వర్ సతాయిస్తోంది..

ఖానాపురం: పింఛన్ లబ్ధిదారులకు ఎదురుచూపులు తప్పడంలేదు. నిత్యం సర్వర్ మొరాయిస్తుండటంతో పింఛన్ల కోసం గంటల తరబడి వేచిఉండాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఈక్రమంలో మండలంలోని బుధరావుపేట గ్రామంలో బుధవారం పింఛన్ కోసం వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితరులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేచి ఉన్నారు. పోస్టల్ అధికారి ఆలస్యంగా రావడం ఒక సమస్య అయితే వచ్చిన తర్వాత సర్వర్ మొరాయింపు మరో సమస్యగా పరిణమించింది. ప్రతీసారి నెలా ఇదే పరిస్థితి ఉంటుందని, ఎదురుచూపులు తప్పడంలేదని లబ్ధిదారులు వాపోతున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



కేసముద్రం: నివాళులర్పిస్తున్న ఎంపీ కవిత



మహబూబాబాద్ రూరల్ : నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితరులు

కేసముద్రం : మండలంలోని పెనుగొండ గ్రామానికి చెందిన జి.సరోజన, సీహెచ్.నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా బుధవారం మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ వేర్వేరుగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎండి.నజీర్‌అహ్మద్, ఎంపీటీసీ వెంకన్న, రమేష్, వెంకన్న, ఖాసీం, వీరన్న, కైలాసం, నరేష్, దేవేందర్ ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పరామర్శ

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ పట్టణానికి చెందిన పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు సంకా భద్రినారాయణ తండ్రి సత్యనారాయణ ఇటీవల మృతిచెందాడు. కాగా బుధవారం మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్‌ఎస్ నాయకులు నీలం దుర్గేష్, వెంకట్ రెడ్డి, హాల్యా నాయక్, రాంజీ నాయక్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

డోర్నకల్ : బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పేర్కొన్నారు. మండలంలోని అమ్మపాలెం గ్రామంలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబాలను బుధవారం రెడ్యానాయక్ పరామర్శించారు. పెరుమాళ్లసంకీసలో కంటి ఆపరేషన్ చేయించుకున్న వైస్ ఎంపీపీ తుమ్మ వెంకటరెడ్డిని పరామర్శించారు. రెడ్యానాయక్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బోరగళ్ల శరత్, సాల్లేటి కృష్ణమూర్తి, శేఖర్, తేజావత్ రాజునాయక్, గమ్మి తదితరులు పాల్గొన్నారు.

రూ.50వేలు దాటితే సీజ్



కారును తనిఖీ చేస్తున్న ఎస్సై మహేష్

పెద్దవంగర : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని తొర్రూరు–హైదరాబాద్ ప్రధాన రహదారిపై బుధవారం ఎస్సై మహేష్ తన సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఎన్నికల కోడ్‌పై అధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. వాహనాల్లో మద్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రూ. 50వేల కన్నా ఎక్కువ నగదు తీసుకువెళ్తే సరైన పత్రాలు తమతోపాటు పెట్టుకోవాలని చెప్పారు. లేని పక్షంలో సీజ్ చేస్తామని హెచ్చరించారు. ద్విచక్రవాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నియమాళిని అందరూ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ బాలాజీ, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, హీర్యా నాయక్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలంలోని ఆమనగల్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని ఒకరిపై కేసు నమోదు చేశామని రూరల్ ఎస్సై వి.దీపికరెడ్డి బుధవారం తెలిపారు.

సమష్టిగా కృషి చేయాలి

నెహ్రూసెంటర్ : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సమాఖ్య మహబూబాబాద్ జిల్లా ద్వితీయ మహాసభలను సభ్యత్వ నమోదు అనంతరం ఏప్రిల్‌లో నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా ఇన్‌చార్జ్ బొక్క దయాసాగర్ అన్నారు. సంఘం జిల్లా అత్యవసర సమావేశం బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘ నిర్మాణానికి కార్యవర్గం సమష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో నాయకులు

కురవి : కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం అన్నారు. బుధవారం మండలంలోని తిర్మలాపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు వీరభద్రం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందన్నారు. బీఆర్‌ఎస్ నుంచి కల్లెపు శ్రీను, వెంకన్న, వీరన్న, చిన్న వెంకన్న, రంజిత్, గోవర్ధన్, అశోక్, సిద్దు, దేవి ఉపేందర్, దోసపాటి నారాయణ, శ్రీనివాస్, సంపత్‌లు చేరారు. కార్యక్రమంలో నాయకులు కనకటి వీరన్న, కొర్ని అనిల్, మహేష్, శ్రావణ్ పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన



ప్రతిష్ఠ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే, గ్రామస్తులు

గార్ల : మండలంలోని గోపాలపురంలో బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలోని అంజనేయస్వామి దేవాలయం ఎదుట జీవ ధ్వజస్తంభం స్థాపన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం అన్నదానం కార్యక్రమం చేశారు. బొడ్రాయి దేవతను దర్శించుకునేందుకు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్, గ్రామస్తులు తెల్లబోయిన వెంకటరమణ, దనియాకుల రామారావు, రావుల శ్రీనివాస్, ఇమ్మడి గోవిందు, బి ఉపేందర్ రెడ్డి, మీగడ శ్రీనివాస్, ఎంపీటీసీ రాజకుమారి, వీరయ్య, జడ శ్రీను, బి.భారతి పాల్గొన్నారు.

వాటర్ కూలర్ల బహూకరణ



ఫ్రిజ్‌ను అందజేస్తున్న గంగావత్ లక్ష్మణ్‌నాయక్

గార్ల : వేసవిలో ప్రజలకు చల్లని నీరు అందించేందుకు గార్ల మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్ సొంతంగా రూ.80,000 విలువ గల నాలుగు వాటర్ కూలింగ్ ఫ్రిజ్‌లను ప్రభుత్వ కార్యాలయాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు తహసీల్దార్, ఎస్‌బీఐ, సీహెచ్‌సీ, పోలీస్ స్టేషన్‌కు వాటర్ కూలింగ్ ఫ్రిజ్‌లను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.రవీందర్, ఎస్సై ఎస్.జీనత్‌కుమార్, ఎస్‌బీఐ మేనేజర్ దిలీప్, సీహెచ్‌సీ డాక్టర్ చింత రమేష్, డీటీ సుధాకర్, పి.రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ ధరావత్ సక్రు, గాజుల గణేష్, తాళ్లూరి శ్రీనివాస్, కొండల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



మహబూబాబాద్ రూరల్ : బెల్లం పానకాన్ని ధ్వంసం చేస్తున్న పోలీసులు

మహబూబాబాద్ రూరల్ : ఎక్సైజ్ శాఖ స్టేట్ టాస్క్‌ఫోర్స్ టీం, డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ టీం, స్టేషన్ హౌజ్ ఆఫీసర్ బృందం సంయుక్తంగా బుధవారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. మహబూబాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గార్ల మండలంలోని అంజనాపురం, బుద్దారం, పెద్ద కిష్టాపురం, గుంపెల్లగూడెం గ్రామాల్లో పోలీసులు దాడు చేశారు. ఈ దాడుల్లో వెయ్యి లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని, గుంపెల్లగూడెం గ్రామానికి చెందిన భూక్యా పద్మపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో సీఐ శ్రీధర్, ఎస్సైలు మౌనిక, కిరీటి, సిబ్బంది పాల్గొన్నారు.

గుడుంబాను నిర్మూలించాలి

జిల్లాలోని డోర్నకల్, గార్ల మండలాల్లో గుడుంబా నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎక్సైజ్ సీఐ చిరంజీవికి బుధవారం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు దాసరి నానియాదవ్ వినతిపత్రం అందజేశాడు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ.. డోర్నకల్ పట్టణంతోపాటు ఇతర గ్రామాల నుంచి ప్రతిరోజు గార్ల మండలంలోని బుద్దారం తండాకు వెళ్లి వందల సంఖ్యలో ప్రజలు గుడుంబా తాగి అనారోగ్యానికి గురవుతున్నారని, గొడవలు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో జక్కుల సురేశ్, చిలక మనోజ్ పాల్గొన్నారు.

గుడుంబా విక్రయదారుడిపై కేసు

గార్ల : మండలంలోని సేరిపురం గ్రామానికి చెందిన లావుడ్యా రవి గుడుంబా విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకొని అతని వద్ద 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతని పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీనత్‌కుమార్ బుధవారం తెలిపారు.

బలరాం నాయక్ గెలుపు ఖాయం

- ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కనకయ్య పక్కన బలరాం నాయక్

గార్ల : రాష్ట్రంలో ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నందున కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపు నల్లేరు మీద నడకేనని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ధీమా వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. దేశంలో సోనియాగాంధీ నాయకత్వంలో మెజారిటీ ఎంపీ స్థానాలు కైవసం చేసుకొని రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని పేర్కొన్నారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో బడా పెట్టుబడిదారులు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ప్రతీ ఇంటికి సంక్షేమ పథకం అదజేస్తామని, రాష్ట్రంలో అతి త్వరలో రైతులందరికీ రైతుబంధు, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్‌ఎస్ దొందు దొందేనని, పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేసి జైలుకు పంపారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ కనుమరుగు అవడం ఖాయమని ఎమ్మెల్యే జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రిలో వైద్యుల కొరత తీవ్రంగా ఉండటంతో, జిల్లా సూపరిండెంటెంట్ వెంకటరాములుతో ఎమ్మెల్యే మాట్లాడారు. ఆస్పత్రిలో వైద్యుల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, ఎంపీపీ బట్టు నాగరాజు, జిల్లా నాయకులు గుండా వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ మాలోత్ వెంకట్‌లాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, పీఏసీఎస్ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, పి కిషన్, మాజీ సర్పంచ్‌లు జాటోత్ రమేష్, యాకూబ్‌పాషా, జి లెనిన్, ప్రశాంత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రంగంలో అగ్రగామి 'భారతి'



బీమా బాండ్లు అందజేస్తున్న ప్రతినిధులు

తొర్రూరు : సిమెంట్ రంగంలో అగ్రగామి భారతి సిమెంట్ అని ఆ సంస్థ మేనేజర్ సతీష్ రాజు తెలిపారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని సాయిరాం సిమెంట్ షాపులో తాపీ మేస్త్రీల సమావేశం నిర్వహించారు. భారతి సిమెంట్స్ టెక్నికల్ ఇంజనీర్ సాగర్‌రెడ్డి, మార్కెటింగ్ ఆఫీసర్ శివప్రసాద్‌లతో కలిసి మేనేజర్ సతీష్‌రాజు మాట్లాడారు. ప్రపంచంలోనే అగ్రగామిగా పేరొందిన జర్మనీ టెక్నాలజీ సహకారంతో భారతి సిమెంట్ ఉత్పత్తి అవుతుందన్నారు. మార్కెట్‌లో లభించే ఇతర సిమెంట్‌లతో పోలిస్తే భారతి అల్ట్రాఫాస్ట్‌తో నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా పూర్తవుతుందన్నారు. అనంతరం తాపీ మేస్త్రీలకు రూ.లక్ష ప్రమాద బీమా బాండ్లను అందించారు. కార్యక్రమంలో డీలర్ అశోక్‌రెడ్డి, తాపీమేస్త్రీలు పాల్గొన్నారు.